క్లుప్తంగా

సర్వసమాజ్ అధ్యక్షుడికి సన్మానం



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని లయన్స్ భవన్‌లో ఇటీవలే ఆర్మూర్ సర్వసమాజ్ అధ్యక్షుడిగా ఎన్నికైన లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ సభ్యులు ఆకుల రాజును లయన్స్ గ్రీన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ సభ్యులు ఆకుల రాజును శాలువ, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ గ్రీన్ అధ్యక్షుడు చేపూర్ గణేష్, కార్యదర్శి బుసం ప్రతాప్, కోశాధికారి పోల్కం వేణు, గుజరాతీ నివేదన్, డీకే రాజేష్, సంతని విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్ బహూకరణ



వేల్పూర్ : మండలంలోని పడగల్‌లో మాడవేడి నవ్యశ్రీ అనే విద్యార్థినికి ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌కుమార్ రూ. 20వేలకు పైగా ఉన్న లాప్‌టాప్ సమకూర్చగా సునీల్ యువసేన సభ్యులు శనివారం ల్యాప్‌టాప్ బహూకరించారు. న్యూట్రిషన్ ఎమ్మెస్సీ చదువుతున్న నవ్యశ్రీ తండ్రి చనిపోవడంతో చదువుకు అవసరమైన లాప్‌టాప్ సమకూర్చుకోవడం కష్టంగా మారగా, ఆయన ఇచ్చిన హామీ ప్రకారం ల్యాప్‌టాప్‌ను అందించారు. సునీల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి సాయం



రుద్రూర్ : రుద్రూర్ మండల సులేమాన్‌నగర్‌లో పేద కుటుంబానికి చెందిన రేష్మా బేగం కూతురు వివాహానికి రూ.15 వేలు ఆర్థికసాయం శనివారం రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ కన్వీనర్, డీసీసీ డెలిగేట్ యలమంచిలి శ్రీనివాస్ రావ్ అందచేశారు. స్థానిక ఎంపీటీసీ షేక్ గౌస్, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి వహీద్ హుస్సేన్ సుద్దులం మాజీ సర్పంచ్ పీర్యానాయక్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ మగ్దూమ్ తదితరులున్నారు.

గృహలక్ష్మి లోన్లు అందరికివ్వాలి



ఎడపల్లి(బోధన్) : గృహలక్ష్మిలోన్లు ప్రతి లబ్ధిదారుడికి అందేలా చూడాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పేర్కొన్నారు. ఎడపల్లి మండలంలోని నెహ్రూ నగర్‌లో పేదలు వేసుకున్న గుడిసెలను పరిశీలించి వారితో మాట్లాడారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నూర్జహాన్ మాట్లాడుతూ మూడేళ్లుగా అధికారులను వినతిపత్రాలు ఇస్తూనే ఉన్నామని లబ్ధి చేకూరలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సబ్బని లత, జమ్మిశెట్టి శంకర్‌గౌడ్, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం కార్యదర్శి యేశాల గంగాధర్ తదితరులున్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



కమ్మర్‌పల్లి : తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభల సందర్భంగా జిల్లా కేంద్రంలో ఈ నెల 13న నిర్వహించే ర్యాలీ, సభలను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఎం.డీ ఖాజా మొయినొద్దీన్ కోరారు. శనివారం కమ్మర్‌పల్లిలో ఆయన మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆశన్న, ఆల్తాఫ్, చిన్న భూమన్న, లలిత, బాలమణి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బండిపై చర్యలు తీసుకోవాలి





వేల్పూర్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్‌ఎస్ నాయకులు, కమ్మర్‌పల్లిలో..



నవీపేటలో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం నియోజకవర్గాల్లో ఆయన దిష్టి బొమ్మలను దహనం చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. కవితకు భేషరతుగా బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీఆర్‌ఎస్‌పై కక్షపూరిత రాజకీయాలు చేస్తోందని వారు ఆరోపించారు. మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.
– వేల్పూర్/నవీపేట/కమ్మర్‌పల్లి/బోధన్ టౌన్/వర్ని/ఎడపల్లి/నందిపేట్/ఆర్మూర్ టౌన్/భీమ్‌గల్, బోధన్ రూరల్/మాక్లూర్



వర్నిలో..



బోధన్ పట్టణంలో..



భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో..



ఆర్మూర్ పట్టణంలో..



ఎడపల్లి పోలీస్‌స్టేషన్‌లో బండి సంజయ్‌పై ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మానిక్‌భండార్ చౌరస్తా వద్ద..



బోధన్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద..



బోధన్‌రూరల్ సీఐకి ఫిర్యాదు అందజేస్తున్న నాయకులు

మోతెలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం

వేల్పూర్ : వేల్పూర్ మండలం మోతె గ్రామంలో శనివారం ఆర్మూర్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ డిపో మేనేజరు కవిత మాట్లాడుతూ ప్రజల చెంతకు ఆర్టీసీ సేవలను విస్తృతం చేశామన్నారు. కాలేజీ పిల్లలకు రాయితీతో కూడిన బస్ పాస్‌లు ఇస్తున్నామని, దివ్యాంగులకు టికెట్‌లో 50 శాతం రాయితీ , తిరుపతికి వెల్లే భక్తులకు దేవస్థానం దర్శనం టోకెన్‌లు అందుబాటులోకి తెచ్చామన్నారు. వివాహాది శుభకార్యాలకు ఎటువంటి డిపాజిట్ లేకుండా 10 శాతం రాయితీపై ప్రయాణ సౌకర్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమోహన్ గౌడ్, ఉపసర్పంచ్ రాజేశ్, ఎంపీటీసీ దొల్ల రాజేశ్వర్‌రెడ్డి, వీడీసీ సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ డిపో మేనేజర్ కవిత

ఉద్యమ స్ఫూర్తితో పోరాడుతాం



బోధన్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తితో బోధన్ ప్రత్యేక జిల్లా లక్ష్యం సాధించే వరకు పోరాడుతామని న్యాయవాదులు అన్నారు. బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని డిమాండ్‌తో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు శనివారం నాటికి 83 వ రోజుకు చేరాయి. దీక్షలో న్యాయవాదులు గంగారెడ్డి, అర్జున్‌రాండర్, అడ్లూరి శ్రీనివాస్‌లు కూర్చున్నారు. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం



మోర్తాడ్ : మోర్తాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా దోన్‌పాల్‌కు చెందిన ముత్యాల రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శెట్‌పల్లికి చెందిన గురిజాల నర్సయ్యలను నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. శనివారం మోర్తాడ్‌లో ఇద్దరు అధ్యక్షులకు నియామక పత్రాలను అందించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

పరిశుభ్రతపై చిన్నారులకు అవగాహన



పెర్కిట్(ఆర్మూర్) : ఆర్మూర్ మండలం అమ్దాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు శనివారం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రిప్రి సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకటరమణ చిన్నారులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గంగామణి, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి..



బోధన్ : ప్రశాంత వాతావరణం, ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షలు ఇష్టపడి రాయాలని బోధన్ మండల విద్యాధికారి నాగ్‌నాథ్ విద్యార్థులకు సూచించారు. శనివారం పట్టణ శివారులోని మాతృశ్రీ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈవో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వేడుకల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ షఫీ, పాఠశాల డైరెక్టర్ సిరిగిరి దిగంబర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నతమైంది



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్



నృత్యం చేస్తున్న విద్యార్థులు

మాక్లూర్ : పాఠశాల ఏదైనా క్రమశిక్షణతో కూడిన విద్య అందించినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఎంపీపీ ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని గుత్ప సీపీఆర్ఎం పాఠశాల హెచ్ఎం నిత్యానందం ఆధ్వర్యంలో జరిగిన సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచే విద్యాబోధన పటిష్టంగా ఉండాలన్నారు. తరగతిలో ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం జరిగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జయసింహాగౌడ్, జనార్ధన్, మల్లారెడ్డి, రవి కుమార్, రంజిత్, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

సమాచారం..

రేపు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

రుద్రూర్: చందూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో సోమవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్‌కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రవికుమార్ తెలిపారు. రుద్రూర్ మండల కేంద్రంలోని ఏడీఈ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. వేదికలో కోటగిరి, రుద్రూర్, వర్ని, చందూర్, మోస్రా మండలాలకు సంబంధించి విద్యుత్ సమస్యలు ఉన్న వినియోగదారులు రావాలన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి



ఆర్మూర్‌టౌన్ : విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు కష్టపడి చదివి ఉన్నత మార్కులు సాధించాలని సామాజిక సేవకుడు పట్వారి తులసీకుమార్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో బధిర (మూగ, చెవిటి) పాఠశాలలో సామాజిక సేవలో భాగంగా తులసీకుమార్ పదో తరగతి పబ్లిక్ పరీక్ష ల అవసర నిమిత్తం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ ఐటమ్స్, మోడల్ పేపర్స్ ఉచితంగా అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ కిరీట కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

ప్రమాదకరంగా వాటర్ ట్యాంక్

పట్టణంలోని 1 వార్డులోని అచన్‌పల్లి కాలనీలో ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. వాటర్ ట్యాంక్ చుట్టూ ఇళ్లు ఉన్నాయి. ఈ వాటర్ ట్యాంక్ ఉపయోగంలో లేదు. ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయాందోళనతో బతుకున్నారు. అధికారులకు పలు మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు.
– బోధన్‌టౌన్(బోధన్)



బోధన్‌లోని అచన్‌పల్లిలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: ఖమర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్

ఫోన్ నంబర్ : 63052 49776

బీజేపీలో చేరిన మాజీ సొసైటీ చైర్మన్

మోర్తాడ్: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన సహకార సంఘం మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు సంతోష్‌రెడ్డి, అతని సోదరుడు దిలీప్‌రెడ్డి శనివారం ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరారు. ముప్కాల్‌లో అభివృద్ధి అంశాలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు సంతోష్‌రెడ్డి, అతని కుమారుడు, సోదరునిపై దాడి చేసి అక్రమంగా కేసులు పెట్టించారని బీఆర్‌ఎస్ నాయకులపై ఆరోపణలు వెల్లువెత్తిన విషయం విదితమే.

అక్రమ కేసులతో వేధింపులకు గురిచేయడాన్ని నిరసిస్తూ బీజేపీలో చేరుతున్నట్లు సంతోష్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ అర్వింద్‌తో సంతోష్‌రెడ్డి తదితరులు

ఇష్టమైన రంగాన్ని ఎంచుకోవాలి

పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు విద్యార్థి దశ నుంచి తమ ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని దాని కోసం కృషిచేయాలని నలంద పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోని నలంద హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువవుతోంది



పెర్కిట్(ఆర్మూర్) : దేశంలో మహిళలకు రక్షణ కరువైందని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు అన్నారు. ఆర్మూర్ పట్టణంలో మామిడిపల్లిలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం శనివారం జరుపుకున్నారు. మహిళలు ఉద్యమించాలని దాసు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు అనిత, లక్ష్మి, షహదా, సుల్తానా, భాను, వెంకటేష్, హుస్సేన్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు హౌసింగ్ బిల్లులు



రుద్రూర్ : మోస్రా, చందూర్ మండలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు శనివారం బాన్సువాడలో అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి చెక్కులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సెగ్మెంట్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి, హౌసింగ్ డీఈ నాగేశ్వర్ రావ్, మోస్రా రైతు బంధు కన్వీనర్ పిట్ల శ్రీరాములు, బీఆర్‌ఎస్ అధ్యక్ష కార్యదర్శులు హన్మంత్ రెడ్డి, అంబర్‌సింగ్, వంగా సాయగౌడ్, సర్పంచ్‌లు కర్లం సాయరెడ్డి, బి. సత్యనారాయణ, దేవిసింగ్, రవి, ఎంపీటీసీ శ్యాంరావ్, విండో చైర్మెన్ ప్యారం అశోక్ తదితరులు ఉన్నారు.

బహిరంగ సభ స్థల పరిశీలన



బోధన్‌టౌన్(బోధన్) : బోధన్ పట్టణంలో ఈనెల 17వ తేదీన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి నిర్వహించనున్న బహిరంగ సభ కోసం అబ్జర్వర్లు, పట్టణ, మండల నాయకులు స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్ర అధ్యక్షులు చేపట్టిన హాథ్‌సే-హాథ్ జోడో యాత్రలో భాగంగా బోధన్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహించనున్నారని పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బగోని గంగాధర్ గౌడ్, మండల అధ్యక్షులు గంగా శంకర్‌లు తెలిపారు. ఈ స్థల పరిశీలనలో నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



డిచ్‌పల్లి : పేదలు, నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఒక వరమని ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ అన్నారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్ (డి) గ్రామానికి చెందిన నలుగురు బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ లక్షల ఖర్చుతో ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న వారికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ రమేష్, ప్రమోద్, గంగాధర్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌కు నివాళి



ఖలీల్‌వాడి : నిజామాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి భౌతికకాయానికి నగరంలోని సరస్వతినగర్‌లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ శనివారం నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రామకృష్ణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, యాక్టివ్ పాలిటిక్స్‌లో ఉన్నప్పు డు నిజామాబాద్ రూరల్,డిచ్‌పల్లి,ధర్పల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్‌గౌడ్, జిల్లా మైనార్టీ నేత సయ్యద్ కైసర్ తదితరులు ఉన్నారు.